డిగ్రీలో నూతన కోర్సు ప్రారంభం

నయింనగర్, జూన్ 14: వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాలలో బీఏలో పబ్లిక్ పాలసీ, గవర్నెన్స్ కోర్సును (పబ్లిక్ పాలసీ, సుపరిపాలన) ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు. ఈ కోర్సు వల్ల పాలనా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని సూచించారు.

నేడు ఉప్పల్ వార సంత వేలం

కమలాపూర్, జూన్ 14: ఉప్పల్ వార సంత వేలం వేయనున్నట్లు కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి వారసంతతోపాటు వాటర్ ప్లాంట్‌కు శనివారం వేలం పాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ. 10 వేలు డిపాజిట్ చేయాలన్నారు.

అమ్మవారిపేట పూజారి మృతి

కరీమాబాద్, జూన్ 14: అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతరకు ఒలువాల బియ్యం తెచ్చే పూజారి తాళ్ల మల్లయ్య(82) మరణించారు. జాతర ఆర్గనైజర్ దాసి రాందేవ్, కోశాధికారి బైరి నాగరాజు, బైరి హరినాథ్, కమిటీ సభ్యులు ఆవునూరి రామ్మూర్తి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మల్లయ్య(ఫైల్)

జోరుగా మిషన్ భగీరథ సర్వే

రాయపర్తి, జూన్ 14: మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే జోరుగా కొనసాగుతున్నది. కార్యదర్శుల సారథ్యంలో కారోబార్లు, మల్టీపర్పస్ వర్కర్లు బృందాలుగా ఏర్పడి ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

సీఏఐ సమావేశానికి వ్యాపారులు

కాశీబుగ్గ, జూన్ 14: పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా జిల్లాలో కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆల్ ఇండియా క్రాప్ కమిటీ సమావేశానికి తెలంగాణ కాటన్ అసోసియేషన్ అండ్ జిన్నింగ్ మిల్స్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాటన్, జిన్నింగ్ వ్యాపారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గతేడాది పత్తి దిగుబడి, ఎగుమతులు, నాణ్యతపై చర్చించారు. కార్యక్రమంలో కాటన్ అసోసియే షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేశ్, వ్యాపారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 14: కేయూలో 16 పీరియడ్లతో పని చేస్తున్న 135 మంది పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ శుక్రవారం మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. కేయూలో ఇటీవల పరిణామాల వల్ల చాలామంది పార్ట్‌టైం అధ్యాపకులు నష్టపోయే ప్రమాదం ఉందని, అధికారులు కేవలం కొంతమందికే లాభం చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని, పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ అని విడగొట్టడం సరికాదన్నారు. యూనివర్సిటీని ప్రాతిపదికగా తీసుకొని సీనియారిటీ ప్రకారం 135 మందితో కూడిన జాబితాను పంపేలా అధికారులను ఆదేశించాలని మంత్రికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకుడు సొల్తి కిరణ్ గౌడ్ వినతిపత్రం సమర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE

★AP36TB4574 Mekala Latha TATA SUPER ACE Mint 2013, TS07UC5388 Asif Shareef Syed TATA ACE 2016, TS03UA7502 Vinay Kumar Devunuri TATA ACE 2015, Acution Date: 15-06-2024, Venue: Shriram Automall India Ltd., Punnel Cross Road Bollikunta, Warangal, Cont: Shriram Finance Limited, H.No. 15-1-237, 2nd Floor, Opp. L.B. Collge, Mulugu Road, Cell: 9849981545, 9966196881.
NTW-00

కావలెను

jobs Apply Now!

★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-323319

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

రక్తదాతలు ప్రాణదాతలు

- హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

హనుమకొండ, జూన్ 14 : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. రెడ్‌క్రాస్ పాలక వర్గ సభ్యులతో కలిసి కార్ల్ ల్యాండ్ స్టినర్ (ఫాదర్ ఆఫ్ బ్లడ్ డోనర్స్) చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. తలసీమియా సెంటర్‌ను సందర్శించి పిల్లలతో మాట్లాడారు. తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ రక్త కేంద్రం, తలసీమియా సెంటర్, జనరిక్ మెడికల్ షాప్ నిర్వహణలో రాష్ట్రంలోనే ద్వితయ స్థానంలో ఉందన్నారు. ఒక్కరు చేసే రక్తదానం ముగ్గురికి ఉపయోగపడుతుందన్నారు. ఉత్తమ రక్తదాతలను కలెక్టర్, పాలకవర్గం సత్కరించింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సంధ్యారాణి, బాశెట్టి హరిప్రసాద్, రక్తదాతలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఆర్గనైజర్లు, రెడ్‌క్రాస్ సిబ్బంది శివకుమార్, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో..

సుబేదారిలోని రోహిణి సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బుచ్చిరెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ బోస్ పాల్గొన్నారు.

కార్మిక నాయకులకు కలెక్టర్ అభినందనలు..

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కార్మిక నేతలను కలెక్టర్ అభినందించారు. ఏళ్లుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రక్తదానం చేసిన ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ సీనియర్ నాయకుడు కుర్సపల్లి రవీందర్‌తో పాటు సుమారు 48 సార్లు రక్తదానం చేసిన ఎస్సీ ఆర్‌ఎంయూ సికింద్రాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏఐఆర్ఆర్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర యాదవరెడ్డి, ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్రీనివాస్‌ను అభినందించారు.

హనుమకొండ: బాలుడితో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రకాశ్‌కు ఉత్తమ రక్తదాత అవార్డు..

కాజీపేట : పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొలిపాక ప్రకాశ్‌కు ఉత్తమ రక్తదాత అవార్డు వరించింది. ప్రకాశ్ 17 సార్లు రక్తదానం చేసినందుకు ఈ అవార్డు ప్రదానం చేశారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్..

హనుమకొండ : ధరణి దరఖాస్తుల పరిష్కారంపై భూ పరిపాలన చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ శుక్రవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్వో వైవీ గణేశ్, ఆర్డీవోలు నారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒకరి రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

వరంగల్: రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు అన్నారు. శుక్రవారం జీఎంహెచ్‌లో రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం ర్యాలీ తీశారు. సూపరింటెండెంట్ విజయలక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా, డాక్టర్ ఉషారాణి, ఆర్‌ఎంవో సారంగం, ప్రోగ్రాం అధికారులు ఉమాశ్రీ, హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

ఏవీవీ విద్యార్థుల ర్యాలీ..

ఏవీవీ కళాశాల విద్యార్థులు లైవ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ భుజేందర్‌రెడ్డి, అధ్యాపకులు సంజీవ, అనిత, శ్రీధర్, గోపి, సీనియర్ వలంటీర్లు ప్రవీణ్, రాంచరణ్, ఫయాజ్, రవళి పాల్గొన్నారు.

బెస్ట్ బ్లడ్ మోటివేటర్‌గా బొట్టు కమలాకర్

కాశీబుగ్గ: నగరంలోని మొగిలిచర్లకు చెందిన బొట్టు కమలాకర్‌కు వరంగల్ జిల్లా బెస్ట్ బ్లడ్ మోటివేటర్, హయ్యెస్ట్ బ్లడ్ డొనేషన్ అవార్డును అందజేశారు. యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంజీఎం దవాఖానలో రక్తదానం చేశారు. కమలాకర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ పలు సామాజిక సేవలు అందించి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో, ఆర్‌ఎంవో డాక్టర్ ప్రసాద్, ఆశల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కమలాకర్‌ను అభినందించారు.

వరంగల్: జీఎంహెచ్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డీఎంహెచ్‌వో సాంబశివరావు, కాశీబుగ్గ: అవార్డు అందుకుంటున్న బొట్టు కమలాకర్

కడియం శ్రీహరి, కావ్యను సత్కరిస్తున్న టీజీవోలు

ఎంపీ కావ్యను కలిసిన టీజీవోలు

హనుమకొండ, జూన్ 14: వరంగల్ ఎంపీ కడియం కావ్యను ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవోలు కలిశారు. శుక్రవారం హనుమకొండ కనకదుర్గా కాలనీలోని ఎంపీ నివాసంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో కావ్యను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సన్మానించారు. కార్యక్రమంలో అమ్జద్ అలీ, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఫణికుమార్, కిరణ్‌కుమార్ గౌడ్, ఆస్నాల శ్రీనివాస్, హరిప్రసాద్, రాజ్‌కుమార్, మాధవరెడ్డి, రాజేశ్ కుమార్, నాగనారాయణ, అజహర్ షరీఫ్, మధురిమ, బాలు నాయక్, రమేశ్‌కుమార్ రెడ్డి, హాలూనాయక్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

వేం పురుషోత్తంరెడ్డికి నివాళి

న్యూశాయంపేట, జూన్ 14: హంటర్ రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్‌లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ సోదరుడు పురుషోత్తంరెడ్డి సంవత్సరీకం నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, యశస్విని, నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య, మేయర్ గుండు సుధారాణి, టెస్కాబ్ చైర్మన్ రవీందర్ పాల్గొన్నారు.

ముజీబ్, మారం జగదీశ్వర్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవోలు

ముజీబ్‌కు టీఎన్జీవోల అభినందనలు

హనుమకొండ, జూన్ 14: టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబ్, కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ను జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవోస్ భవన్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. ప్రధాన కార్యదర్శి ముజీబ్ కేంద్ర సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, వారికి హనుమకొండ జిల్లా ఉద్యోగులు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్‌సుందర్, కత్తి రమేశ్, సారంగపాణి, మొయిజ్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు ఆకుల రాజమౌళి, రామ్‌ప్రసాద్, రాజీవ్, అనూప్, పైడిరాజు, ప్రణయ్, పృథ్వీ, రామాంజనేయులు, నవీన్, సుధాకర్, మహబూబ్, మిస్బా పాల్గొన్నారు.

ఫలించిన దాస్యం కృషి

- యజమానులతో సమావేశం
- సమస్యల పరిష్కారంతో సమ్మె విరమించిన హమాలీలు

హనుమకొండ, జూన్ 14: కొన్ని రోజులుగా హమాలీలు చేస్తున్న సమ్మెను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కృషితో విరమించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఐరన్, సిమెంట్ అండ్ హార్డ్‌వేర్ షాపు యజమానులతో చర్చలు జరిపారు. పెరిగిన ధరల నేపథ్యంలో ఇప్పుడు ఇస్తున్న దినసరి కూలీ సరిపోక ఇబ్బందులు పడుతున్న హమాలీలు సమ్మె చేస్తున్న విషయాన్ని ట్రేడ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు దాస్యం దృష్టికి తీసుకురాగా, గురువారం హమాలీలతో మాట్లాడారు. శుక్రవారం షాపు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో ఒక బస్తాకు రూ.6 ఉంటే ఇప్పుడు రూ.8కి పెంచారని, మిగిలిన సమస్యలపై యజమానులతో చర్చించగా సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిమెంట్, ఐరన్ అండ్ హార్డ్‌వేర్ షాపు యజమానులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎంజాల మల్లేశం, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షుడు గొంగళ్ల వెంకన్న, కార్యదర్శి సన్నబోయిన రవి, కార్యవర్గ సభ్యులు మల్లేశ్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండయ్య, యాకయ్య, అంజయ్య, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్లు, నాయకులు

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

వరంగల్, జూన్ 14: డివిజన్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కోరారు. శుక్రవారం కార్పొరేషన్‌లో కార్పొరేటర్లు మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు బస్వరాజ్ శ్రీమాన్, పల్లం రవి, బోగి సురేశ్ కలిసి వినతిపత్రం అందచేశారు. స్మార్ట్‌సిటీ, జనరల్ ఫండ్, సీఎంఏ నిధులతో అభివృద్ధి పనులు మంజూరు కాగా, టెండర్లు పూర్తయినా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు, శ్మశాన వాటికల అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరారు.

రక్తదాతలకు సన్మానం

ఖిలావరంగల్, జూన్ 14: రక్తదాతల దినోత్సవం సందర్భంగా రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాతలను సన్మానించారు. పది సార్లు రక్తదానం చేసిన ఎస్‌కే ముస్తఫా, 15 సార్లు చేసిన అల్వాల పృథ్వీరాజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, కోఆర్డినేటర్ మోహన్, ప్రకాశ్, సరళ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రెండు స్కూల్ బస్సులపై కేసు

ఖిలావరంగల్, జూన్ 14: బడి గంట మోగిన తర్వాత స్కూల్ బస్సులపై రవాణా శాఖ దృష్టి పెట్టింది. ఫిట్నెస్‌కు రాని వాహనాలపై నిఘా పెట్టారు. జిల్లాలో 370 ప్రైవేటు స్కూల్ బస్సులు ఉండగా, ఇప్పటి వరకు 250 ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందినట్లు ఎంవీఐ జయపాల్‌రెడ్డి తెలిపారు. కాగా జిల్లావ్యాప్తంగా తనిఖీ చేపట్టగా నగరంలో రెండు స్కూళ్లకు చెందిన రెండు బస్సులు ఫిట్నెస్ లేకుండా పిల్లలను తరలిస్తుండడంతో వాటిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

బీరువా బహూకరణ

ఖిలావరంగల్, జూన్ 14: శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇదే పాఠశాలలో హిందీ పండిట్‌గా రిటైర్ అయిన సీహెచ్ శ్రీనివాసాచార్యులు రూ. 8 వేల విలువైన బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కొమ్మోజు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

ఖిలావరంగల్/సంగెం/ఖానాపురం/కాశీబుగ్గ, జూన్ 14: వరంగల్ జిల్లాలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకు 55 మంది ఉత్తీర్ణులైనట్లు డీఈవో వాసంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు సంవత్సరానికి రూ. 12 వేలు స్కాలర్‌షిప్ అందుకోనున్నారు. చెన్నారావుపేట మండలంలో ముగ్గురు, గీసుగొండలో 5, ఖానాపురంలో 9, ఖిలావరంగల్‌లో 8, నర్సంపేటలో 3, నెక్కొండ 4, పర్వతగిరి 5, సంగెం 5, వరంగల్ మండలంలో 15 మంది చొప్పున ఎన్‌ఎంఎం స్కీం కింద అర్హులైనట్లు తెలిపారు.

'అనుమతి ఉన్న పశువులను వినియోగించాలి'

ఖిలావరంగల్, జూన్ 14: వెటర్నరీ అధికారి అనుమతి ఉన్న పశువులను మాత్రమే బక్రీద్ పండుగలో వినియోగించాలని సీఐ ఎం శివకుమార్ అన్నారు. శుక్రవారం ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కటిక వృత్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపై, ఇండ్లలో పశువులను వధించడం, మాంసాన్ని విక్రయించడం నేరమన్నారు. బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాయపర్తి, జూన్ 14: మొరిపిరాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంర్రెడ్డి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు వారికి ధైర్యం చెప్పారు.

పురుషోత్తంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వేం పురుషోత్తం రెడ్డి సేవలు ఎనలేనివి

హనుమకొండ, జూన్ 14 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సోదరుడు వేం పురుషోత్తంరెడ్డి సేవలు ఎనలేనివని తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి అన్నారు. పురుషోత్తంరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం హనుమకొండ పోస్టల్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల నరసింహారెడ్డి, నంద్యాల కృష్ణారెడ్డి, కోర్లల్ల విద్యాసాగర్‌రెడ్డి, గొట్టిముక్కల ప్రభాకర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బోరిగం నర్సింగం

'తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు'

కరీమాబాద్, జూన్ 14: ఏకశిల పరపతి సంఘంలో అవకతవకలు జరిగాయని కొందరు వారి రాజకీయ లాభం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని అధ్యక్షుడు బోరిగం నర్సింగం అన్నారు. శుక్రవారం ఏకశిలానగర్‌లోని సంఘం భవనంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగం మాట్లాడుతూ సభ్యుల సహకారంతో సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. త్వరలోనే సర్వసభ్య సమావేశం నిర్వహించి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సిద్దం రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీర తోటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ఐనవోలు, జూన్ 14: పంథినిలోని బీర తోటను శుక్రవారం శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు పరిశీలించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారులు శ్వేత, సుధ తీగజాతి కూరగాయలను సాగు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.


సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

నేడు వృద్ధులకు అవగాహన సమావేశం

కాశీబుగ్గ, జూన్ 14: ప్రపంచ వృద్ధులపై వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం కొత్తవాడలోని పద్మశాలీ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. 8790548706 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కొంతమంది స్వార్థానికి బలిచేస్తున్నారు..

గోడు వెళ్లబోసుకున్న మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు

హనుమకొండ చౌరస్తా, జూన్ 1 : అన్యాయంగా కొంతమంది వ్యక్తుల స్వార్థానికి తమను బలి చేస్తున్నారని, కావాలని అక్రమాలకు పాల్పడిన వాళ్లకు ఉద్యోగాలు ఇప్పించాలని చూస్తున్నారని మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎస్ సునీత, ఎస్ సుజాత, జీ రమాదేవి, ఏ రమ ఆరోపించారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎలాంటి తప్పుచేయకున్నా కావాలని తమను ఉద్యోగం నుంచి తొలగించారని, కోట్ల రూపాయల కుంభకోణం చేస్తే ఈ ఉద్యోగం కావాలని కోర్టుకు వెళ్లేవాళ్లం కాదని, అన్యాయంగా తమ బతుకులతో అధికారులు, రాజకీయ నాయకులు ఆడుకుంటున్నారని ఆరోపించారు. తమ కుటుంబాలను రోడ్డుమీద పడేశారని, పిల్లలను పోషించుకోలేమని, అమాయకులమైన చిన్న ఉద్యోగులపై ప్రతీకారం చూపిస్తున్నారన్నారు. కలెక్టర్, మంత్రి కొండా సురేఖ దీనిపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని

శాయంపేట, జూన్ 14 : మాందారిపేట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని తుత్తుర్ల శ్వేత జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రత్యేక అధికారి మాధవి శుక్రవారం తెలిపారు. ఈ నెల 19, 20వ తేదీల్లో పుణెలో జరిగే పోటీలకు శ్వేత సిద్ధమవుతున్నదని చెప్పారు. శ్వేతను మాధవితోపాటు పీఈటీ కావ్య, టీచర్లు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య: ఎమ్మెల్యే

ఐనవోలు/వర్ధన్నపేట/రాయపర్తి/ఐనవోలు, జూన్ 14: ప్రభుత్వం పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని కక్కిరాలపల్లిలో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఐదు కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సీడీపీవో డేబోరా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. రాయపర్తి మండలంలోని కొండూరులో చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ బడిబాట నిర్వహించారు. ఐనవోలు మండల కేంద్రంలోని ఎంపీపీఎస్, పున్నేల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.

ఐనవోలు : కక్కిరాలపల్లిలో యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న నాగరాజు

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

అధికారుల సమీక్షలో వరంగల్ అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి

ఖిలావరంగల్, జూన్ 14: నిబంధనల మేరకు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి సూచించారు. ఈ నెల 17న బక్రీద్ పండుగ నేపథ్యంలో శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. అలాగే పశువులను తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉండాలని, గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. పండుగ ముగిసే వరకు మున్సిపల్, పంచాయతీ అధికారులు, పారిశుధ్య కార్మికులు నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో డీసీపీ రవీందర్, పశు సంవర్ధకశాఖ అధికారి బాలకృష్ణ, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి


దుస్తులు పంపిణీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా

పాఠశాలల సందర్శన

భీమదేవరపల్లి, జూన్ 14 : ముల్కనూరు ఎస్సీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మోడల్ పాఠశాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా సందర్శించారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పాఠశాలను మరో భవనంలోకి మార్చాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంఈవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, హెచ్‌ఎం బండి కుమార్ పాల్గొన్నారు.

బాధితుడితో మాట్లాడుతున్న కార్పొరేటర్ సురేశ్‌జోషి

బాధితులకు ఆపన్నహస్తం

గుడిసె నిర్మించి ఇచ్చిన కార్పొరేటర్

కాశీబుగ్గ, జూన్ 14: మతిస్థిమితం లేక.. ఆర్థిక పరిస్థితి బాగా లేని బాధితులకు 13వ డివిజన్ కార్పొరేటర్ సురేశ్‌జోషి ఆపన్నహస్తం అందించారు. వివరాలిలా ఉన్నాయి.. పోచమ్మమైదాన్‌కు చెందిన క్రికెట్ క్రీడాకారుడు రంజిత్‌కుమార్(38), అతడి సోదరి సీహెచ్. రమాదేవి(41) ప్రైవేట్ టీచర్. ప్రస్తుతం మతిస్థిమితం లేకుండా ఉన్నారు. వీరి ఆర్థిక పరిస్థితి దీనంగా ఉండడంతో దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానం పక్కన ఉన్న ప్రభుత్వ హాస్టల్ గోడ పక్కన ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ తలదాచుకుంటున్నారు. ఈ విషయం కార్పొరేటర్ సురేశ్‌జోషికి తెలియగా.. చలించిపోయాడు. వెంటనే తన సొంత ఖర్చులతో గుడిసె వేయించి నీడ కల్పించారు. అంగన్‌వాడీ అధికారులతో మాట్లాడి వారికి ప్రతి రోజూ ఒక పూట భోజన వసతి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను స్థానికులు అభినందించారు.

రైతు సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖిలావరంగల్, జూన్ 14: రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వరంగల్ కలెక్టరేట్ ఎదుట అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని, విత్తనాలు, ఎరువులు 50 శాతం సబ్సిడీతో అందించాలని నినదించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అర్షం అశోక్, చిర్ర సూరి, మైదం పాణి, రవి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు